# GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

Founder & President



Apo. Rev. Dr. Livingston Gadde

# NEWS LETTER

Co - Founders



Dr. David Chigurupati



Rev. Dr. Joseph Paturi
Vice - President

For Private Circulation only

March - April 2017


## సంపాదకీయం




**రెవ. ప్రియనాథ్ రూఫస్**
ఎక్సేక్యుటివ్ డిరెక్టర్, జీటీసీయెం


***ప్రియమైన జీటీసీయెమ్మర్స్, ప్రభువైన యేసుక్రీస్తు నామములో మీకు శుభాలు.***

గత ఏడాది ఈస్టర్ మార్చ్ నెలలోనే వచ్చింది. ఈ ఏడాది ఆలస్యమైంది. ఏప్రిల్ 16 వరకు వేచి యుండాల్సి వచ్చింది. అయినా ఇంటర్, టెన్త్ గ్రేడ్ ఎక్జామ్స్ అయిపోయాయి గనుక ఆయా కార్యక్రమాల ద్వారా ప్రభువునంగీకరించిన మన టీన్స్ ఈస్టర్ సండే బాప్తిస్మము కొరకు సిద్ధపడడానికి అవకాశముంటుంది. **బహుశా సమ్మర్ వెకేషన్ మన బిడ్డల ఆత్మీయ జీవితానికి పునాదులు వేయడానికి గానీ, ప్రభువులో ఉన్నవారిని బలపర్చడానికి గానీ అనుకూలమైన ఏర్పాటులు - ఉదాహరణకు విబిఎస్, సమ్మర్ బైబిల్ స్కూల్ లాంటివి చర్చ్ ప్లాన్ చేస్తే బావుంటుంది.** ఇది స్కూల్స్, కాలేజస్ గూర్చి చాలా ఇన్ఫర్మేషన్ సేకరించే సమయం. మతంతో సంబంధం లేకుండా ప్రతివారూ ఈ ఇన్ఫర్మేషన్ సేకరణలో తలమునకలైయుంటారు. కానీ ఆత్మ రక్షణకు ప్రాధాన్యతనిచ్చేవారు ఒక మంచి స్పిరిట్యువల్ ప్రోగ్రామ్ కొరకు ప్రయత్నించడం చాలా ప్రాముఖ్యం.

మంచి స్కూలింగ్ గూర్చి ఆలోచించేకంటే ఇది ప్రాముఖ్యమని గ్రహిద్దాం. కానా వివాహంలో ద్రాక్షరసం కొరత ఏర్పడింది. మరియ యేసు ఇన్వాల్వ్మెంట్ కోరింది. జ్యూయిష్ వివాహంలో ద్రాక్షారసానికి ప్రాధాన్యత వుంది. ద్రాక్షారసం కొరత ఏర్పడితే కుటుంబ గౌరవం మంట కలిసిపోతుంది అని కొందరు వ్యాఖ్యాతలు చెబుతూవున్నారు. మొదటిగా వివాహంలో జోష్ తగ్గిపోతుంది. ఆహ్వానితులు మెల్లగా జారుకొంటారు. ఇట్టి పరిస్థితి ఎవరికీ రాకూడదు. అందు చేత మరియ చొరవ తీసుకొంది. ఆ కుటుంబ పరువు కాపాడాలనుకొంది. యేసును ఆశ్రయించింది. "అమ్మా, నా సమయమింకా రాలేదు" అని యేసు చెప్పాడు. దీని అంతరార్థం మరియకు అర్థమైయుండక పోవచ్చును. చాలా సార్లు యేసు మాటలు మనకు అర్థం కాక పోవచ్చును. కానీ ఆ మాటల్లో గొప్ప అంతరార్థం వుంటుందని గ్రహించాలి. దీనిక్కారణం - "ఏలయనగా శరీరానుసారమైన మనస్సు దేవునికి విరోధమైయున్నది" (రోమా 8:7).

యేసు "క్రొత్తనిబంధన" అనే ద్రాక్షారసం ఇవ్వడానికి వచ్చాడని ఆయనకు మాత్రమే తెలుసు. మరియ ద్రాక్షారసం ప్రస్తావన తేగానే యేసు మనసులో మూడున్నర సంవత్సరాల తరువాత ఆయన ఏర్పాటు చేయనైయున్న "ప్రభు రాత్రి భోజన సంస్కారం" ఆయన మదిలో తళుక్కుమని మెరిసింది. ద్రాక్షారసం ఇచ్చి తన వధువును ఖాయపరచుకోవాలి. ఇది యేసు మిషన్. ద్రాక్షారసం ప్రస్తావన రాగానే నాచురల్‌గా మత్తయి 26:28 లో వివరించబడిన నిబంధన ఆయన మనసులోకి వస్తుంది. అవును, ఈ కార్యానికి ఇంకా మూడున్నర సంవత్సరాలుందిగా! నిజమే, సమయమింకా రాలేదు. తన భవిష్యత్తు కార్యక్రమం క్షుణ్ణంగా ఎరిగిన యేసుకు ప్రతిపనికీ సమయమింకా వుందో లేదో తెలుసును. మనం దేవుళ్ళము కాముగనుక మన భవిష్యత్తు మనకు తెలియదు. అవకాశం వుండగానే ఒక నిర్ణయం తీసుకొని ఆచరణలో పెట్టడం వివేకం.

ఈ మధ్య ఒక యంగ్ లేడీ ప్రసంగించడం విన్నాను. పిల్లల ఆత్మీయ రక్షణ, భద్రత కొరకు ఆలోచన లేని తలిదండ్రులు బిడ్డలను తమ ఇహలోక అవివేక ఆశల ఆలోచనలతో నిత్యత్వానికి సిద్ధపరచకుండా విక్టిమైజ్ చేస్తున్నారని ఆ యంగ్ లేడీ చెబుతుంది. ఈ అవగాహన తలిదండ్రులమైన మనకందరకూ అవసరమని నేను భావిస్తాను. మన పిల్లల ఫ్యూచర్ ఎడ్యుకేషన్ కొరకు ప్రయత్నిస్తూ వారి ఆత్మీయ అభ్యున్నతికి ఈ సమ్మర్ లో ఏదైనా ఒక ఏర్పాటు చేద్దాం. నిత్యత్వ నిరీక్షణ కలిగి మన పిల్లలు బ్రతుకుతారు. వారిని ఎంత దూరంలో చదివించినా వారి నడవడిని గూర్చి మనకు భయముండదు. ఫ్రెండ్స్ ఇన్ఫ్లుయెన్స్ గూర్చి ఆందోళన వుండదు. మార్గం తప్పిపోతారేమోననే అనుమానం రాదు. తలిదండ్రులు నిశ్చింతగా నిద్రపోవచ్చు. ఈ సత్యం రక్షణ పొందిన అనేకమంది యౌవన బిడ్డలు రుజువు చేస్తోన్నారు. తలిదండ్రులు ధీమాగా వుంటున్నారు.

రెండవదిగా, కానా వివాహంలో యేసుంటే ఆ వివాహం ఎంత చారిత్రకమైపోయిందో మన పిల్లల జీవితాల్లో కూడా యేసుంటే వారి జీవితాలు కూడా లోక కళ్యాణానికి మార్గదర్శకాలౌతాయి. దేవునికెంతో మహిమా కలుగుతుంది. దేవునికి స్తోత్రం! మీ **రూఫస్.**





**జీటీసీఎమ్ వ్యవస్థాపక అధ్యక్షులు అపొ. రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు మార్చి నెల మూడు, నాలుగు వారాల్లో ఇంగ్లండ్ పర్యటనను ఫలభరితంగా ముగించారు. అనేక సంఘాల్లో వాక్య పరిచర్య చేయుటకు ప్రభువు కృపను చూపించారు. ప్రయాణపు కృపలను, ఆరోగ్యమును అనుగ్రహించిన దేవునికి స్తోత్రాలు.**

# WALK WORTHY OF THE CALLING

## (EPHESIANS 4:1)



**Rev. Dr. Joseph Paturi**
Vice - President

Our calling is from God. It is a divine calling. It is a heavenly calling. It is a holy calling. It is a high calling. It is a supernatural calling. It is an irrevocable calling. It is a personal calling. As Christians, we must endeavor to walk in a manner that is worthy of this divine, heavenly, holy, high, supernatural, irrevocable, personal calling of God. It behooves us to comprehend the word calling, lest our lifestyle may bring a reproach to the name of God who has called us.

Let us consider the following verses to learn what is expected of us.

**First, we are called to Salvation.** Our calling is "of God" and it is irrevocable (Romans 11:29). We are called "by His grace" (Galatians 1:15) and "into the grace of Christ" (Galatians 1:6). We need to understand that "For by grace are ye saved through faith; and that not of yourselves: it is the gift of God: Not of works, lest any man should boast. For we are His workmanship, created in Christ Jesus unto good works, which God hath before ordained that we should walk in them" (Ephesians 2:8-10). We need to be aware that the Holy Spirit indwells the believer.

**Secondly, we are called to Saint-hood.** We are "called to be saints" (Romans 1:7). God has "called us with a holy calling, not according to our works, but according to His own purpose and grace" (II Timothy 1:9). We are called to live a holy life with the enablement of the Holy Spirit, who lives in us. "Know ye not that ye are the temple of God, and that the Spirit of God dwelleth in you?" (1 Corinthians 3:16). We are called "a chosen generation, a royal priesthood, an holy nation, a peculiar (special) people; that ye should shew forth the praises of Him who hath called you out of darkness into His marvellous light" (I Peter 2:9). We are "partakers of the heavenly calling" (Hebrews 3:1), and in response, we should "press toward the mark for the prize of the high calling of God in Christ Jesus" (Philippians 3:14).

**Thirdly, we are called to Servant-hood.** We are "called unto the fellowship of His Son Jesus Christ our Lord" (I Corinthians 1:9). We are "called unto liberty" (Galatians 5:13) and so we are free to "serve one another" (Galatians 5:13) lovingly with the empowerment of the Holy Spirit; even though it means sacrifice and suffering. The Sovereign Himself became a Suffering Servant. He is the epitome and embodiment of servant-hood. "For even hereunto were ye called: because Christ also suffered for us, leaving us an example, that ye should follow His steps" (I Peter 2:21). The eternal life, whereunto we are also called involves "the good fight of faith" (I Timothy 6:12). We are called to "glory" (II Peter 1:3) and to excel even "unto His eternal glory by Christ Jesus" (I Peter 5:10). We are called to "give diligence to make your calling and election sure" (II Peter 1:10). We are "called the sons of God" (I John 3:1) that we "should inherit a blessing" (1 Peter 3:9). We are promised that "Faithful is He that calleth you, who also will do it" (1Thessaalonians 5:24) and we are assured to be "confident of this very thing, that He which hath begun a good work in you will perform it until the day of Jesus Christ" (Philippians 1:6). Therefore, as Christians, we are to earnestly live a life worthy of our calling with all humility, gentleness, patience, bearing one another in love and doing our utmost to promote and preserve the unity and harmony with a peaceable disposition.

**Finally, we are called to Soul-winning.** In this ever changing world, God has called us to pursue a life that reaches out to others with the never changing glorious gospel of Jesus Christ. "Let your light so shine before men, that they may see your good works, and glorify your Father which is in heaven" (Matthew 5:16). Whether it is in home or church or workplace or business or friends circle, we are to walk in a sacred fashion that is worthy of our calling and be a witness for Him to win souls. We are to be an example, a guide, a model, a pattern and a blueprint for others to cherish and follow. We are to make a difference. We are to cause our foot-prints. We are to leave a lasting legacy.

May our life bring an eternal impact on people so as to instill in them a desire to know HIM and make HIM known!

ప్రపంచ తెలుగు క్రైస్తవ సేవకులకూ, నాయకులకూ, విశ్వాసులకూ, స్త్రీ, పురుషులకూ, యౌవనస్థులకూ

## జీ టీ సీ ఎమ్ వారి 2017 వ సంవత్సర మెగా కానుక



# ప్రపంచ తెలుగు క్రైస్తవ శిఖరాగ్ర సమావేశము

# సిడ్నీ 2017 (ఆస్ట్రేలియా)

**శుభవార్త**

**జీ టీ సీ ఎమ్ వారు నిర్వహించే విశిష్ట కార్యక్రమము**

**ప్రతీ సంవత్సరంలానే ఈ సంవత్సర ప్రత్యేక ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్**

**తేదీలు:**
20 - 22 , అక్టోబర్ 2017

**సిటీ టూర్:**
23 - 25, అక్టోబర్ 2017

**అంశం:**

## MY UTMOST FOR HIS HIGHEST

*"ఆయన అత్యున్నతతకు నా అత్యధికత"*

*"మీరు ప్రతి విషయములో, అనగా విశ్వాసమందును ఉపదేశమందును జ్ఞానమందును సమస్త జాగ్రత్తయందును మీకు మా యెడలనున్న ప్రేమయందును ఏలాగు అభివృద్ధి పొందుచున్నారో ఆలాగే మీరు ఈ కృపయందు కూడా అభివృద్ధి పొందునట్లు చూచుకొనుడి." 2 కొరింథీ 8:7*

**కీనోట్ సందేశం ఇంటర్నేషనల్ స్పీకర్**

**స్వదేశీ, విదేశీ బోధకుల సందేశాలు, అనుదిన సందేశాలు, సెమినార్స్, మినిస్ట్రీప్రెజెంటేషన్స్.**

ముందుగా సంప్రదించినవారికి అవకాశం!

**మూడు దినాల వాక్యాహార, ప్రార్థనా, సహవాస విందు**
**మీకు ఉపయుక్తమనుకొనే సెమినార్స్‌లో పాల్గొనే సదవకాశం.**

*ఆసక్తి గలవారు మా ఆఫీస్ ను సంప్రతించండి.*

రెవరెండ్ ప్రియనాథ్ రూఫస్, ఎక్సేక్యుటివ్ డిరెక్టర్
ఫోన్స్: 98489 78222, 94949 08413. ఈ మెయిల్: rufus1410@gmail.com
ఆఫీస్ మేనేజర్: శ్రీ బెంజమిన్ శామ్యూల్, 98660 83001 ఆఫీస్: 0866 2555687
ఈ మెయిల్: benjamin.gtcm@yahoo.com

# జీటీసీఎమ్ బైబిల్

## ప్రపంచ వ్యాప్త తెలుగు క్రైస్తవులకు జీటీసీఎమ్ సరిక్రొత్త కానుక:

**బహుళ ప్రయోజనకరమైన 92 పేజీల ఎక్స్‌ట్రా నోట్స్‌తో ప్రప్రధమంగా సిద్ధపరచబడిన బైబిల్**
**జీటీసీఎమ్ బిల్డింగ్ ప్రాజెక్ట్ నిమిత్తం తయారు చేయబడిన బైబిల్**
**జీటీసీఎమ్ వ్యవస్థాపకులు, అధ్యక్షులు, అపో. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు గుంటూరులో బహూకరించిన స్థలంలో నిర్మాణం కాబోతోన్న జీటీసీఎం భవన నిర్మాణ ప్రాజెక్ట్ కు ప్రేమతో పదిహేను వందల రూపాయల పైబడి ఆర్థికంగా సహకరించే ప్రతివారికీ కృతజ్ఞతతో ఈ బైబిల్ బహూకరించబడుతుంది.**

**గమనిక:** మే నెల పదవ తేది లోగా అడ్వాన్స్ బుకింగ్ చేసుకొన్న వారికి వంద రూపాయలు తగ్గుతుంది. మే పది లోగా రూ. 1400 (రూ. పద్నాలుగు వందలు) పంపి బుక్ చేసుకోవచ్చు.
*ఇది కేవలము మీరిచ్చే డొనేషన్ కు కృతజ్ఞతతో చేసిన ఏర్పాటు మాత్రమే.

### జీటీసీఎమ్ బైబిల్ ప్రత్యేకతలు:







1. క్లాసిక్ ప్లస్
2. గోల్డ్ ఎడ్జ్
3. జనరల్ డెమిసైజ్
4. రెడ్ లెటర్ ఎడిషన్
5. ఇంపోర్టెడ్ లెదర్ బౌండ్ విత్ జిప్
6. బహూకరణ పత్రము (Gift Certificate)
7. ఐఎస్‌బిఎన్ ఎం 10 తెలు 042
8. 92 పేజీల నోట్స్:
   - అ. బైబిల్ ఆవిర్భావం
   - ఆ. బైబిల్ అనువాదం
   - ఇ. పురావస్తు శాస్త్రం – బైబిల్
   - ఈ. పాత నిబంధన పరిచయం
   - ఉ. క్రొత్త నిబంధన పరిచయం
   - ఊ. పాత నిబంధనలోని సూచక క్రియలు
   - ఎ. మన ప్రభువైన యేసు క్రీస్తు సూచక క్రియలు
   - ఏ. ఉపమానముల పట్టిక
   - ఐ. బైబిల్ లో కనిపించే ప్రార్థనలు
   - ఒ. పద పట్టిక
   - ఓ. బైబిల్ లో పేర్కొనబడిన పక్షులు
   - ఔ. బైబిల్ లో పేర్కొనబడిన జంతువులు
   - క. బైబిల్ లో పేర్కొనబడిన పండ్లు
   - కా. బైబిల్ లో పేర్కొనబడిన వాయిద్యములు
   - కి. బైబిల్ లో పేర్కొనబడిన మొక్కలు, వృక్షములు
   - కీ. బైబిల్ లో పేర్కొనబడిన వివిధ పరికరాలు
   - కు. బైబిల్ లో పేర్కొనబడిన వివిధ కీటకములు
9. మ్యాప్స్: కలర్ లో
   - అ. మూలపురుషుల ప్రపంచము
   - ఆ. నేటి మధ్య, ప్రాచ్య దేశములు
   - ఇ. రోమా పాలనలో పాలస్తీనా
   - ఈ. ఇశ్రాయేలు, యూదా రాజ్యములు
   - ఉ. స్వాభావిక పరిశుద్ధ దేశపు పటము
   - ఊ. అపోస్తలుల మొదటి సేవలు
   - ఎ. పౌలు సేవలో మొదటి ,రెండు ప్రయాణములు
   - ఏ. పౌలు సేవలో మూడవ ప్రయాణం, మరియు రోమా సముద్రయానం
   - ఐ. మొదటి, రెండు శతాబ్దాలలో క్రైస్తవ మత వ్యాప్తి
   - ఒ. సొలొమోను దేవాలయం
   - ఓ. యేసు కాలములో దేవాలయం
10. సరిక్రొత్త రెడ్ బాక్స్ లో లభిస్తుంది

# ది. డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్యుటేషన్

## THE DOCTRINE OF IMPUTATION



డా॥ ఆంద్రూ పాలపర్తి
ప్రిన్సిపల్ రిటైర్డ్, ఏ.సి. కాలేజ్

విశ్వ వ్యాప్తంగా విస్తరించియున్న క్రైస్తవ విశ్వాసులంతా వారి వ్యక్తి గత మరియు సంఘ జీవితాలలో మరో మండల కాలములో ప్రవేశించి లోక పాప పరిహారార్థం సిలువలో తనను తాను బలియార్పణగా అర్పించుకున్న క్రీస్తు రక్షకుని శ్రమలను గూర్చి ధ్యానించుట దేవుడిచ్చిన గొప్ప భాగ్యం. మనుషులందరూ మారడానికి, మారుమనస్సు పొందడానికి, మహిమాన్వితుడైన దేవుడనుగ్రహించిన మరో మంచి అవకాశం.

**మండలకాలమంటే :-** మండలకాలమంటే (క్రీస్తు పొందిన శ్రమలను ధ్యానించే 40 దినాల కాలం). ఇంగ్లీషులో దీనిని 'లెంట్' (Lent) అని, జర్మన్ భాషలో 'లేంజ్', (Lenz), డచ్‌లో 'లెంటీ' (Lente) అని అంటారు. అయితే భాష మాటలు వేరైన భావం మాత్రం ఒక్కటే 'లెంట్' అనే మాట తెలుగులో 'పగులగొట్టి', చీల్చుకొని, ఎదిగి ఫలించే కాలముగా అభివర్ణింపబడింది. అనగా చెట్టుకు కట్టిన బెరడును చీల్చుకొని, చిగుళ్లు బయటకు వచ్చి ఫలించునట్లే కరుడు కట్టిన కఠిన హృదయాలు గలవారు వాటిని పగులగొట్టుకొని ఆత్మీయ పరివర్తన చెంది దేవునిలో ఫలించాలనేది దీని భావము. అందుకే ఈ మండల కాలము క్రైస్తవులందరికి ఒక ప్రత్యేకమైన కాలము. పరిశుద్ధమైన ప్రశస్తమైన సమయం ప్రతి వ్యక్తి తన పాపముల నిమిత్తము ప్రభువైన క్రీస్తు పొందిన శ్రమలు, శాపం, శిక్షను గూర్చి చివరిగా సిలువలో ఆయన పొందిన ఘోర మరణాన్ని గూర్చి తలపోసుకుంటూ పరితపించి, ప్రలాపించి, పశ్చాత్తపపడి, ప్రభుని సన్నిధిలో తమ పాపాలను ఒప్పుకొని మారుమనస్సు పొంది ఆయన వైపు తిరగవలసిన కాలం.

ఇది పాప మెరుగని యేసు మన పాప విమోచనకై తాను పాపముగా మారి మన స్థానములో మనము పొందవలసిన మరణము తాను పొందుట ద్వారా ఆయన మన పట్ల కనపరచిన అనంతమైన ప్రేమ, అపారమైన కృప, చేసిన అసమాన త్యాగాన్ని గుర్తుచేసుకొని ఆత్మీయ పరివర్తన చెందవలసిన కాలం. దేవుని ఆరాధిస్తూ ఆయన వాక్యాన్ని ధ్యానిస్తూ ఉపవాస ప్రార్థన విజ్ఞాపనలతో దీక్షగా గడపవలసిన కాలం. ఇది ఒక ఆచారంగా, అలవాటుగా, సాంప్రదాయంగా, సాదాసీదాగా సమయాన్ని గడిపే కాలం కాదు. దేవుని బిడ్డలైన వారంతా ఆత్మీయంగా ఫలించవలసిన ఆత్మీయ వసంతకాలం (Spiritual Spring Season). ఇతరులకు (అన్యులకు) క్రీస్తునెరుగని వారికి ఆయనను గూర్చి తెలియజేసి వారిని కూడా ఈ అనుభవములోనికి తేవలసిన సమయం.

**డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్యుటేషన్:-** క్రీస్తు శ్రమలను గూర్చి ధ్యానించే మనము ఆయన మన రక్షణార్థము మోసిన పాప భారాన్ని, చేసిన త్యాగాన్ని కనపరచిన ప్రేమను సరియైన రీతిలో అర్థంచేసుకొని ఆయనను భక్తి శ్రద్ధలతో ఆరాధించడానికి తోడ్పడే ఒక ఆత్మీయ సూత్రాన్ని బైబిల్ పండితులు (Theologians) వివరించడానికి ప్రయత్నించారు. ఈ సిద్ధాంతమే "ది డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్యుటేషన్" (To impute means to put it on account) అంటే ఖాతాలో వేయడం. క్రీస్తు సిలువలో మరణించినపుడు మన పాపాలన్ని ఆయన ఖాతాలో వేసుకున్నారు. అంటే మన పాప భారమంతా ఆయన ఖాతాలో జమ చేయబడింది. మన పాపమంతా ఆయన తన మీద వేసుకున్నారు. మనము పొందవలసిన మరణాన్ని మన స్థానములో ఆయన పొందారు. దీనిని 'వైకేరియస్ డెత్' లేక (Subsistutionary Death) అంటారు. అంటే మనము పొందవలసిన చావును మనకు ప్రత్యామ్నాయంగా ప్రభువు పొందారు. అదే సమయంలో ఆయనను రక్షకునిగా అంగీకరించిన వారి ఖాతాలో ఆయన నీతిని, రక్షణను జమ చేసారు. ఇది గొప్ప మర్మం. మనమంతా తెలిసికోవలసిన ఆత్మీయ సత్యం.

ఈ పారమార్థిక మర్మాన్ని అందరకు అర్థమయ్యే విధంగా చెప్పడానికి బైబిల్ పండితులు పౌలు ఫిలేమోనుకు వ్రాసిన పత్రికలో నుండి ఒక సన్నివేశాన్ని తీసుకున్నారు. దీనిలో ప్రధాన పాత్రధారులు ఫిలేమోను – ఒనేసిము. వీరిరువురు మధ్య సంధికుదిర్చి సమాధానపరచిన వాడు పౌలు. ఫిలేమోను కొలస్సీలో పౌలు బోధలు విని క్రీస్తుని రక్షకునిగా అంగీకరించిన క్రైస్తవ విశ్వాసి. ఫిలేమోను అను మాటకు (Affectionate – ఆప్యాయత గలవాడని అర్థం). ఒనేసిము ఫిలేమోనుచే కొనబడి, అతని యొద్ద బానిసగా పనిచేస్తున్న దాసుడు. ఒనేసిము అంటే (Profitable - ప్రయోజకుడు) అని అర్థం. అయితే ఒనేసిము తన యజమాని యొద్ద దొంగతనం చేసి, ఆయనకు దొరకకుండా వుండడానికి దూరంగా జనసాంద్రత ఎక్కువగా ఉండే రోమ్ పట్టణానికి పారిపోయాడు. అప్పుడు పౌలు రోమా పట్టణంలో ఖైదీగా ఉన్నాడు. దైవికంగా ఒనేసిము పౌలు యొద్దకు చేరాడు. ఆయనతో జరిగినదంతా చెప్పి తన తప్పు వొప్పుకున్నాడు. పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందిన ఒనేసిమును పౌలు అర్థం చేసుకొని అక్కున చేర్చుకున్నాడు. తన యొద్ద అతనికి ఆశ్రయమిచ్చాడు. తరువాత అతని పక్షంగా నిష్ప్రయోజకుడుగా ఉన్నా ఒనేసిము ఇప్పుడు నీకు, నాకు కూడా ప్రయోజకుడుగా మారాడని, కనుక ఇక మీదట ఒనేసిమును దాసునిగా గాక నీకు నాకు సోదరునిగా వుండడానికి నన్ను నీవు నీ పాలివానిగా ఎంచితే నన్ను చేర్చుకొన్నట్లే ఒనేసిమును కూడా చేర్చుకోవాలని విజ్ఞప్తిచేశాడు.

అంతే గాక అతని వలన నీకేమైన నష్టం జరిగి ఉన్న, అతడు నీకేమైన ఋణపడి ఉన్న ఆ మొత్తాన్ని లెక్కించి నా ఖాతాలో చేర్చు, నా పద్దు క్రింద వ్రాయి. ఆ మొత్తం అంతా అతని పక్షంగా నేను నీకు తీరుస్తాను. ఈ నా మాటలు మన ఇరువురికి ఉన్న స్నేహ సంబంధంతో గౌరవించి ఒనేసిమును చేర్చుకోవాలని, తద్వారా తన హృదయానికి శాంతి కలుగజేయాలని వ్రాసాడు. ఇక్కడ పౌలులో యేసు ప్రభువు సిలువలో చూపిన ప్రేమ తత్వాన్ని, త్యాగాన్ని, క్షమా గుణాన్ని అక్షరాల ఆచరణలో పెడుతున్న ఒక ఆదర్శ విశ్వాసిని దైవ సేవకుని చూస్తాం. క్రీస్తు ప్రభువు తాను ఏ పాపం చేయకపోయిన ఇతరుల పాపాన్ని తన ఖాతాలో ఎలా వేసుకున్నాడో, ఆ భారాన్ని ఆయన ఎలా మోసారో అదే విధముగా ఫిలేమోనును కోరుతున్నాడు. అతని పక్షంగా తాను ఆ ఋణాన్ని మొత్తం చెల్లిస్తానంటున్నాడు. దీనిని క్రైస్తవ వేదాంత పండితులు 'ది డాక్ట్రిన్ ఆఫ్ ఇంప్యుటేషన్' అన్నారు. శ్రమల కాల ధ్యానాలలో దేవునారాధించే ప్రతి విశ్వాసి ఈ సిద్ధాంతము నేర్పుతున్న ఆత్మీయ పాఠాన్ని నేర్చుకోవాలి, గ్రహించాలి. అప్పుడు మనము కూడా మన రక్షకుడైన యేసుకు ఋణస్తులమనే సత్యమును అర్థం చేసుకోగలం. ఈ ఋణాన్ని తీర్చడానికి మనము తీసుకోవలసిన చర్యలు ప్రభుని సహాయంతో తీసుకోగలము.

**ముగింపు:-** ఈ సిద్ధాంతాన్ని లేక సూత్రాన్ని అర్థం చేసుకున్న దైవజనులు డాక్టర్ మార్టిన్ లూథర్ ఒక ఆశక్తికరమైన వ్యాఖ్యానం దీనిపై చేశాడు. అదేంటంటే "All of us are Onesimuses" అని అంటాడు. ఔను ఆయన అన్నట్లు మనమంతా ఒనేసిము వంటివారమే. మనమంతా దేవునికి ఋణస్తులమే ఆయనకు బాకీ పడ్డవారమే ఎందుకంటే యేసు మన పాప భారాన్ని ఆయన ఖాతాలో వేసుకొని ఆయన నీతిని, రక్షణను ఆయనను రక్షకునిగా అంగీకరించిన మన ఖాతాలో వేసారు. ఈ సత్యాన్ని మండల కాల ధ్యానములో ఉన్న మనమంతా గ్రహించాలి. ఒక బానిస (ఒనేసిము) తన తప్పు తెలుసుకొని మారుమనస్సు పొంది తిరిగి తన యజమానియైన ఫిలేమోను యొద్దకు చేరినట్లు, మన ఆది తల్లిదండ్రులు చేసిన పాపమును బట్టి పాపులమై దేవునికి దూరమైన మనము క్రీస్తు మరణ పునరుత్థానముల ద్వారా తిరిగి దేవునికి చేరువై ఆయన రాజ్యములో ప్రవేశించి ఆయనతో నిత్యం కలిసి జీవించాలంటే ఒనేసిము వలే మారుమనస్సు పొందాలి. ఆ విధముగా మనమంతా మారుమనస్సు పొందుటకు ప్రభువైపు తిరుగుటకు పరిశుద్ధాత్మదేవుడు తన సహాయమును మనకు దయచేయును గాక!

# FROM THE DESK OF NATIONAL DIRECTOR FOR ADVANCEMENT

## జి.టి.సి.యమ్ ఫేమిలీ మెంబర్స్ అందరికి ప్రభువు నామములో శుభములు!

ఈ మధ్య కాలంలో అనేక గ్రామాలు, నగరాలలోని సంఘాలను దర్శించి, స్థానిక కాపరులను, సంఘస్థులను జి.టి.సి.యమ్ గూర్చి ప్రభావిత చేయుటలో నిమగ్నమయ్యాను. పలుచోట్ల ఆర్థికంగా వెనుకబడిన విశ్వాసులు "జి.టి.సి.యమ్ ద్వారా మాకు బైబిల్స్ అందుబాటు ధరలో ఇవ్వగలరా?" అని ఆసక్తితో అడుగుచున్నారు. సంస్థలు, సంఘాలు, ఔత్సాహికులు ముందుకు వచ్చి స్పాన్సర్ చేస్తే కొంత వరకు ఈ కొరత తీర్చవచ్చు. పల్లెలలో ఈ అవసరత రేంపంట్ గా ఉన్నదని గ్రహించాను. ఫ్రీబీస్‌గా ఇవ్వడం ఏ మాత్రం మంచిదికాదు గాని కొంత సబ్సిడీ ఏర్పాటు చేసి తద్వారా బైబిల్స్ అనేకులకు అందుబాటులోకి తేవడం ముదావహం. బైబిల్ సోసైటీ పూర్వ సెక్రటరీ విక్టర్ అయ్యగారి అపార అనుభవం మనకు బహుగా సహాయపడతది.

ఈ సంవత్సరం మార్చి నెల 16న నిడదవోలులోని సీయోను ప్రార్ధనా మందిరములో (ZION PRAYER HOUSE) సంఘ కాపరి రెవరెండ్ శ్యామ్ బాబు గారి ఆధ్వర్యములో వన్ డే పాస్టర్స్ సెమినార్ కండక్ట్ చేసాము. మన ఎక్జెక్యూటివ్ డైరక్టర్ రెవరెండ్ ప్రియనాథ్ రూఫస్ గారి జి.టి.సి.యమ్ పరిచయంతోబాటు, హెల్దీ చర్చ్ ను గూర్చిన డిస్కషన్, ప్రెజెంటేషన్, పాల్గోన్నవారినందరిని బహుగా ప్రభావితం చేసింది. ఆఫ్టర్‌నూన్ సెషన్‌లో సంఘాలను ప్రభువు రాకడకు సిద్ధపరచడం ఎంత ప్రాముఖ్యమో వివరించడమైనది. ప్రభువు కృపనుబట్టి 2017 మార్చి 23న గోదావరి దీవుల గ్రామమైన రాజవరం లూథరన్ సంఘమందు వన్ డే పాస్టర్స్ మరియు విమెన్స్ సెమినార్ అద్భుతరీతిలో జరిగింది. దాదాపు 150 సం॥ల క్రితం ఈ ప్రాంతములోని గ్రామములన్నియు చిన్న చిన్న దీవులుగా ( ఐలేండ్స్ ) ఉండెడివి. చుట్టూ నీరు మధ్యలో చిన్న భూభాగం బయట ప్రపంచానికి, ఈ గ్రామాలతో సంబంధముండెడిది కాదు. పడవలపై ప్రయాణం చేస్తేనేగాని ఈ గ్రామాలలో అడుగు పెట్టలేని పరిస్థితి. పైపెచ్చు పడవ ప్రయాణాలు ప్రమాదాలతో నిండి ఉండెడిదిట. అటువంటి దుర్భర పరిస్థితులలో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘ స్థాపకులు, అమెరికన్ మిషనరి రెవరెండ్ డాక్టర్. జాన్ హైయ్యర్ గారు ఈ ప్రాంతాన్ని దర్శించి స్థావరమేర్పరచుకొని సువార్త చాటించి పలువురకు తన చేతులతో బాప్తిస్మమిచ్చి, చిన్న సంఘమును ప్రారంభించిరి. ఇప్పుడు పలు సంఘాలు ఆవిర్భవించాయి. ఈ గ్రామవాసులు 95% పొలం పనులు చేసుకొని జీవనాన్ని గడుపుకొంటారు. రాను రాను నీరెండిపోయి ఈ గ్రామాలు మెట్ట ప్రాంతాలయ్యాయి. మంచి రోడ్లు వేశారు. ప్రయాణం సులభతరమయ్యింది. కేవలం పాస్టరు గార్లకే సెమినార్ ఏర్పాటు చేయగా సంఘ సభ్యుల వారికి కూడా పాల్గొనే అవకాశం కల్పించాలని సంఘ కాపరి రెవరెండ్ ఆర్. అరుణ్ కుమార్ గార్ని అర్థించగా మేము సంతోషంతో వారందరూ పాల్గొనవచ్చని ఆహ్వానించితిమి. 50 మంది పాస్టర్లతో పాటు 60 మందికి పైగా స్త్రీలు ఈ సెమినార్‌లో పాల్గొని మేలుపొందారు. పొలం పనికి వెళ్తే పురుషులకు 500, స్త్రీలకు 300 రూపాయలు రోజు కూలి వస్తది. ఈ విధంగా ఒకరోజు కూలి రాబడిని కోల్పోయి సంఘసభ్యులు, ముఖ్యంగా స్త్రీలు ఉత్సాహంతో పాల్గొన్నారు. రెవరెండ్ ప్రియనాథ్ రూఫస్ గారు, నేను సమయానికి సందర్భానికి తగ్గట్టుగా క్రైస్తవ సంఘాన్ని గూర్చి కూలంకషంగా వారితో చర్చించి, జి.టి.సి.యమ్ గూర్చి వివరించి దిన కార్యక్రమాన్ని దీవెనకరంగా ముగించగలిగాం. దేవునికి మహిమ! మమ్మల్ని మరల రావాలని, మరియొక సెమినార్ జరిపించాలని సభ్యులందరూ కోరారు. ఆర్థిక భారాన్ని సంఘ కాపరి రెవరెండ్ అరుణ్ కుమార్ గారు స్వయంగా భరించారు.

జి.టి.సి.యమ్ సెమినార్స్ (పాస్టర్స్, విమెన్, చిల్డ్రన్, లే లీడర్స్) మీ ప్రాంతాలలో, దేశమంతటిలో కండక్ట్ చేయుటకు ఇది మంచి తరుణము. వివరాల కొరకు కాంటేక్ట్ చేయండి.

*ప్రభువునందలి ఆనందముతో, మీ సహచరుడు.*

**- రెవరెండ్. పెర్సి కె.వి. హైరమ్స్ Mob: 81216 70673, email : percyhirams@gmail.com**



నిడదవోలు పాస్టర్స్ సెమినార్
16 మార్చి 2017



రాజవరం పాస్టర్స్ మరియు విమెన్ సెమినార్
23 మార్చి 2017

**ప్రార్థించండి**

**పాస్టర్స్ సెమినార్**
**19-20 ఏప్రిల్ 2017**
**అడ్డతీగల**
**తూర్పు గోదావరి జిల్లా**


యర్నగూడెం పాస్టర్స్ సెమినార్
11 ఏప్రిల్ 2017

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.
క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్సెక్యుటివ్ డిరెక్టర్

ఫోన్ : 094949 08413, 098489 78222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 098660 83001, ఆఫీస్ అసిస్టెంట్: 099087 87745. Website: www.gtcm.org